నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023

WANAPARTHY

పేజీలు : 12
PAGES







పెబ్బేరులోని చిన్నచౌడేశ్వరి గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాతను గురువారం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు చెప్పారు.

-పెబ్బేరు, అక్టోబర్ 19

తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నది. ఈ క్రమంలో వివిధ పనుల కోసం నిధుల వరద పారిస్తున్నది. వనపర్తి నియోజకవర్గంలో 38 పనులకు రూ.569 కోట్లు మంజూరయ్యాయి. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ముందుచూపుతో నిధులు తీసుకొస్తుండడంతో లక్ష్మీకళ ఉట్టిపడుతున్నది. జిల్లా కేంద్రం విశాలమైన రోడ్లతో సుందరంగా మారగా.. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పట్టణానికి నూతన సొబగులు సంతరించుకున్నాయి. వీటికి తోడు కార్యాలయాలకు నూతన భవనాలు, అన్ని మండలాల్లో షాదీఖాన, పీహెచ్‌సీ నిర్మాణాలతోపాటు చెరువుల పునరుద్ధరణ చేపట్టడంతో నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారింది. ఇప్పటికే కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్‌లతోపాటు ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి ప్రజలకు పరిపాలన చేరువ చేసింది. అలాగే మెడికల్, నర్సింగ్, ఇంజినీరింగ్, వ్యవసాయ, కళాశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు ఊతమిస్తున్నది.

- వనపర్తి (నమస్తే తెలంగాణ) అక్టోబర్ 19



స్కంద మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన జోగులాంబ దేవి

8

## పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- చిట్యాల సమీపంలోని మార్కెట్ యార్డు గోదాం పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

8



కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# నిధుల వరద

సెంటర్ స్ప్రెడ్‌లో..



తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్

- వనపర్తిలో 38 పనులకు రూ.569 కోట్లు
- అభివృద్ధికి సర్కారు ప్రాధాన్యం
- చేరువైన పరిపాలన.. ఉన్నత విద్యకు ఊతం
- మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో ఫండ్స్
- చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం
- మారుతున్న జిల్లా స్వరూపం

# వరప్రదాయిని..



- రైతుల పాలిట కల్పతరువు ఎంజీకేఎల్ఐ

- నాగర్‌కర్నూల్ జిల్లాలో సిరుల పంట
- 4 లక్షల ఎకరాల్లో కృష్ణమ్మ పరుగులు
- ఏడాదికి రెండు పంటల సాగు
- బీళ్లను మాగాణుల్లా మార్చిన ప్రాజెక్టు
- ఎండాకాలంలోనూ నిండుగా చెరువులు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మరో కోనసీమగా జిల్లా ..
- రైతన్న మోములో సంతోషం

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఎంజీకేఎల్ఐ రైతుల పాలిట కల్పతరువులా మారింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారంగా నిర్మించిన ఈ ప్రాజెక్టు సాగునీటికి సమస్య లేకుండా చేసింది. ఎత్తిపోతల పరిధిలో ఎల్లూరు(కొల్లాపూర్), 2.14టీఎంసీలతో జొన్నలబొగుడ (కోడేరు), 0.96 టీఎంసీలతో గుడిపల్లి(నాగర్‌కర్నూల్) రిజర్వాయర్లతో పాటుగా కొల్లాపూర్ సమీపంలో 0.55 టీఎంసీల సామర్థ్యంతో సింగోటం శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌గా మారింది. 4 లక్షలకుపైగా ఎకరాల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. బీడు భూముల్లో జలసిరులు సంతరించుకున్నాయి. ముళ్ల చెట్లతో, కరువు ఛాయలతో కనిపించిన నాటి పల్లెలు ఇప్పుడు పచ్చని పంటలతో ధాన్యపు భాండాగారాలుగా మారిపోయాయి. సీఎం కేసీఆర్ తీసుకున్న పాలనాపరమైన నిర్ణయంతో జిల్లా ముఖ స్వరూపమే మారిపోయింది. ఇక పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే సాగునీరు పుష్కలమై నాగర్‌కర్నూల్ మరో కోనసీమగా మారనున్నది.

- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)